# ఐనాక్స్ విండ్‌కు భారీ ఆర్డర్

వెంకోజీపాలెం: ఐనాక్స్ విండ్ లిమిటెడ్ కంపెనీకి భారీ ఆర్డర్ లభించింది. గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్‌కి చెందిన సబ్సిడరీ సంస్థ అయిన ఐనాక్స్ కంపెనీకి సింగపూర్‌కు చెందిన కంటిన్యుయమ్ విండ్ ఎనర్జీ కంపెనీ 170 ఎండబ్ల్యూ ఆర్డర్ ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని రత్లాం, మండ్‌సార్ జిల్లా పరిసరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. ఇది దేశంలోనే అతి పెద్ద విండ్ టర్బైన్ ఆర్డర్‌గా ఐనాక్స్ కంపెనీ ప్రతినిధి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డర్ విలువ రూ.900కోట్ల పైమాటే.